స్కెచ్:

# డ్యూటీ

బి. విద్యాసాగర్

ఇదొకపెద్దహోటలు హోటల్లో వొకబ్యాంకుఏజంటు, మునిసిపాలిటీసూపర్‌వైజర్. లెక్చరర్ కలుసుకున్నారు, వారు వొకరిని వొకరు ఎరుగుదురు- కబుర్లలో పడ్డారు. సూపర్‌వైజర్ "ఇవేళ మీబ్యాంకులో వొకచెక్కు మార్చుకోడానికివచ్చాను. సేవింగ్సుబాంకు కరెంటుఅకౌంటుసీట్లలో యెవరూ లేరు లోపల కబుర్లుచెప్పుకుంటూ కాఫీతాగుతున్నారు. అరగంట పట్టింది నాచెక్కుమార్చుకోవడానికి" న్నాడు.

ఏజంటుకుకోపంవచ్చి "మీమునిసిపాలిటీవాళ్ళు సరిగాపనిచేస్తున్నారా! రోడ్డు వూడ్చేవాళ్ళు సరిగా రారు, ఒకవేళవచ్చిన సరిగావూడవరు. రోడ్డుసరిగావుండవు గతుకులరోడ్లు, నీళ్ళుసరఫరా సరిగా వుండదు వీధిదీపాలుకొన్ని చోట్ల వుండవు టెలిఫోన్‌తీగలు సరిచేయడానికివచ్చినవాళ్ళు, రోడ్డుకు అటు ఇటూ గోతులుత్రవ్వి అలాగే వదిలేస్తారు, అవిపూడవడానికి యెవరు పూనుకోరు, రోడ్డుమీద లైసెన్సు లేకుండాపళ్ళు, కూరగాయలు అమ్ముకుంటూ, బండిత్రోసుకుపోయే వాళ్ళు కొందరుతిరుగుతూ వుంటారు- తినుబండారాలు అమ్ముకొనే దుకాణాలలో నిలువసరకు, తూగలు ముసురుతుంటే యెవరు తనిఖీ చేయడంలేదు" అన్నాడు

"కోపగించుకోకండి నాఅనుభవంచెప్పాను బ్యాంకులేకాదు గవమెంటుఆఫీసుల్లోకూడా యెవరూ చేయడంలేదు" అన్నాడు

బాంకుఏజంటు లెక్చరర్‌వంక తిరిగి "మీ విద్యార్థులు సమ్మెచేస్తున్నారా! ఏదోవొక విషయంమీద మీ విద్యార్థులు సమ్మెచేయడం మామూలేగా! లెక్చరర్ విద్యార్థుల్ని మందలిస్తే సమ్మె. పరీక్షలో కాపీకొట్టనీయకపోతే, సమ్మె, పరీక్షాపత్రం కష్టంగావుంటేపరీక్షహాలు నుంచివాకౌట్, యివికాక పట్టణ సమస్యల విషయంలోకూడా విద్యార్థుల పూర్తిసహకారం, అవుసరం అయితే, సమ్మెలు అవునా!

"నిజమే! సమ్మెలు విద్యార్థులేకాదు. అందరూ చేస్తున్నారు. కాలేజీ అధ్యాపకులసమ్మె, విద్యుచ్ఛక్తి ఇంజనీర్లుసమ్మె, బొంబాయిలో డాక్టర్లుసమ్మె, ధరలపెరుగుదలకు వ్యతిరేకంగాబంద్, కొన్నిబ్యాంకు ఉద్యోగస్తులసమ్మె— యిలా ప్రతివానికీసమ్మెకు పూనుకుంటున్నారు కనుక, మనం వొకరికొకరిని విమర్శించుకోవడం అనవసరం" అన్నాడు లెక్చరర్-

***


చదవండి! ప్రకటనలివ్వండి!

'చుక్కాని'

జాతీయవార పత్రిక

అర్ధ సం॥ చందా రు. 8-00

సం॥ చందా రు. 15-00

సుల్తాన్ బజార్

హైదరాబాదు


## రాగోదయం

ఎన్ ఆర్. వెంకటేశం

ప్రత్యూష ప్రభాకరకిరణ సంయుత
అరుణారుణిమ వర్ణవర్దన సంకలిత
ప్రాచి
మధురమంజుల ప్రమోదవీచికల
విశ్వపు ప్రాంగణాన
విడిచి గడచునపుడు—
విరులహాసాలు
ఝురుల విలాసాలు
వియత్పథ స్వేచ్ఛావిహార
విహంగాల కులాసాలు
ప్రకృతిలో
రసనాదలాస్యాలు చేయునపుడు—
మనోహర దృశ్యనర్తనలు
మధురిమల చిత్రవర్తనలు
సౌజన్యానుభూతులు
చైతన్య రాగరీతులు
చిప్పిలవా! చిందులాడవా!!

## జీవితనావ

బి ద్వారకానాద్

కాలమనే కడలిలో పయనిస్తోంది
జీవననావ
కనలలనే అలలలో
ఆశలనే ఉప్పెనలలో
అహంకారపు అగాధాలనడుమ
గమనంచేస్తు
సుఖాలను సుందరతీరాలని భ్రమసి
కష్టాలనేసుడిగుండాలలో చిక్కి సత
మతమౌతు
మోసాలనే మొసళ్ళ తాకిళ్ళకు గురవుతు
తప్పుదారిలో నడుస్తు
పశ్చాత్తాపమనేదిక్సూచితో సరైన
దారిని తెలుసుకుంటు
జీవన సత్యాలనేముత్యాల
నేరుకుంటూ
కడకు తనగమ్యంచేరుకుంటుంది
జీవననావ !